క్లుప్తంగా

ట్రై సైకిల్ మంజూరుకు కలెక్టర్ హామీ



ఐ.పంగిడి హైస్కూల్ వద్ద దివ్యాంగుడితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మాధవీలత

కొవ్వూరు: రాజమహేంద్రవరంలోని జాంపేటకు చెందిన కూనిశెట్టి నాగేశ్వరరావు అనే దివ్యాంగుడికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ మంజూరు చేయిస్తానని కలెక్టర్ మాధవీలత హామీ ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి. కొవ్వూరు మండలం ఐ.పంగిడి జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన రైతు సదస్సుకు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత హాజరయ్యారు. అక్కడకు వచ్చిన దివ్యాంగుడు కూనిశెట్టి నాగేశ్వరరావు కలెక్టర్‌ను కలిసి తాను ఇంటింటికీ తిరిగి కూరగాయలు విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నానని,తన ట్రై సైకిల్ పూర్తిగా పాడై పోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. దీంతో కలెక్టర్ స్పందించి రెండు, మూడు రోజుల్లో బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ మంజూరు చేయించి, అందిస్తామని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్, ఆర్డీవో ఎస్.మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మూడు పశువ్యాధి నిర్ధారణ కేంద్రాల ప్రారంభం



కొవ్వూరులో పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కాకర్ల నారాయుడు

కొవ్వూరు: పశు వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్‌జీటీ సత్యగోవింద్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా శనివారం మూడు పశువ్యాధి నిర్ధారణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు.కొవ్వూరు కేంద్రాన్ని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ (నారాయుడు) ప్రారంభించారు. ఇక్కడి పశువైద్య భవనాన్ని రూ.2.50 లక్షల వ్యయంతో నవీకరించామని సత్యగోవింద్ తెలిపారు. దీనిలో పరీక్షలకు అవసరమైన సామగ్రిని రూ.11లక్షల వ్యయంతో ఏర్పాటు చేశామన్నారు తెలిపారు. ఇక రెండో పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని రాజమహేంద్రవరంలోని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయ ప్రాంగణంలోను, మూడోది గోపాలపురంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్టు వివరించారు.ఈ కేంద్రాల్లో అన్ని రకాల పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. పశు సంవర్ధక శాఖ డీడీ జి.రాధాకృష్ణ, ఏడీ ఏ. వెంకటరెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

కొవ్వూరు: అక్రమ కట్టడాలను ప్రొత్సహిస్తున్న మునిసిపల్ టౌన్ ప్లానింగ్ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మాల మహాసభ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బొంతా శ్యాం రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానిక వాటర్ ట్యాంకు జంక్షన్ వద్ద డ్రైనేజీపై అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పుడు మరలా పనులు చేపడుతున్నా చర్యలు తీసుకోక పోవడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు.అధికారులు స్పందించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని శ శనివారం రవి ప్రకాష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రసాద్ కుటుంబానికి పద్మశ్రీ పరామర్శ

దేవరపల్లి: స్థానిక శాఖా గ్రంథాలయ అధికారి కేవీవీ ప్రసాద్ ఇటీవల గోపాలపురంలోని తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. ప్రసాద్ కుటుంబ సభ్యులను శనివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చీర్ల పద్మశ్రీ , వైఎస్సార్ సీపీ నిడదవోలు నియోజకవర్గ పరిశీలకుడు చీర్ల రాధయ్య పరామర్శించారు. ప్రసాద్ మృతి పట్ల పద్మశ్రీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆమె సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముల్లంగి శ్యామ్ సుందర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, వింతా అమర్ ప్రసాద్‌రెడ్డి, ముద్దన మురళి పాల్గొన్నారు.



పెరవలి మండలం ఖండవల్లిలో..



ఉండ్రాజవరంలో బూరుగుపల్లి సుబ్బారావు తదితరుల నివాళి



కొవ్వూరులో వైఎస్ విగ్రహానికి మునిసిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణ తదితరుల నివాళి

పేదల గుండె చప్పుడు వైఎస్సార్



నిడదవోలులోని క్యాంప్ ఆఫీసులో వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడి నివాళి



దేవరపల్లిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలారి

- మహానేత విగ్రహాలు, చిత్ర పటాలకు వివిధ వర్గాల నివాళి
- రోగులకు అన్నదానాలు, పండ్లు, రొట్టెల పంపిణీ
- కేక్ కట్ చేసిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

నిడదవోలు: పేదల గుండె చప్పుడు, రైతు పక్షపాతి, అభివృద్ధి కాముకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని శనివారం నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీడువారిన భూముల్లో జలసిరులు కురిపించిన రైతు బాంధవుడు, పేదింటి పిల్లలను డాక్టర్లు, ఇంజినీర్లుగా తయారు చేసిన మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు స్థానిక వైఎస్సార్‌నగర్‌కు వెళ్లి అక్కడి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు భోజనం పెట్టారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

పట్టణంలోని నిడదవోలు–చాగల్లు ప్రధాన రహదారిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శనివారం ప్రారంభించారు. నాబార్డు నిధులు రూ.73 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా రైతు సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య, గాజుల రంగారావు, గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, ముళ్ళపూడి శ్రీనివాస చౌదరి, అగ్రికల్చర్ ఏడీ మల్లికార్జునరావు, ఏడీఈ శశి బిందు, ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: తాడిమళ్ల, కోరుమామిడి, కాట కోటేశ్వరం, పురుషోత్తపల్లి, పెండ్యాల, జీడిగుంట, అట్లపాడు, సమిశ్రగూడేల్లో వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అట్లపాడులో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, తిమ్మరాజుపాలెంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు వైఎస్సార్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని 22 సచివాలయాల్లోనూ వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచులు మొక్కరాల శ్రీనివాసరావు, తిక్కా శ్రీను, కారింకి అన్నవరం, పులుమంతుల రామారావు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ ఎన్.సరోజిని, సర్పంచ్ మెండే వెంకట్రావు, బీఎస్సార్ యూత్ సభ్యులు, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి వైఎస్ రాజశేఖరరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే మోర్త, కె.సావరం, సత్యవాడ, దమ్మెన్ను, వేలివెన్ను, చిలకపాడు, చివటం, తాడిపర్రు, కాల్దారి తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు మహానేత విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెరవలి: మండలంలోని ఖండవల్లి గ్రామంలోని వైఎస్ విగ్రహానికి ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 18 గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

గోపాలపురం నియోజకవర్గంలో..

దేవరపల్లి: స్థానిక బస్టాండ్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ నాయకులకు పంచారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్య పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గోపాలపురంలోని వైఎస్సార్ జంక్షన్‌లోని వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే తలారి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. అక్కడి ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ పైడి శిరీష, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నాగరాజు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నల్లజర్ల: వైఎస్సార్‌ను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. నల్లజర్లలోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. స్థానిక రైతు భరోసాకేంద్రంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొన్నారు. పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, మద్దిపాటి ప్రసాద్, సర్పంచ్ పల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గంలో..

కొవ్వూరు: రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ అన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం, మెయిన్ రోడ్డు, మెరక వీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలోని రోగులు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి పట్టాభి రామారావు, వల్లభశెట్టి శ్రీనివాస్, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్‌గండ్రోతు అంజనీదేవి, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, ముదునూరి సూర్యనారాయణరాజు, తోట రామకృష్ణ, చిట్టూరి అన్నవరం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఐ.పంగిడిలో పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న ఆధ్వర్యంలో, కాపవరంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, సర్పంచ్ సుంకర పద్మిణిలు, పెనకనమెట్టలో బండి పట్టాభి రామారావు, దొమ్మేరులో ముదునూరి నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్‌కు నివాళి ఆర్పించారు.వాడపల్లిలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, తోగుమ్మిలో ఉప్పులూరి సూరిబాబు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేశారు.

తాళ్లపూడి: తాళ్లపూడి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు సిద్ధంశెట్టి కృష్ణ తదితరులు మహానేత వైఎస్‌కు నివాళులు అర్పించారు. పోచవరంలో పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు మద్దుకూరి దొరబాబు తదితరులు వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దేవంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, పార్టీ జిల్లా కార్యదర్శి తోట రామకృష్ణ వైఎస్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, అన్నదేవరపేటలో సొసైటీ అధ్యక్షుడు పోశిన శ్రీకృష్ణదేవరాయలు వైఎస్ జయంతిని నిర్వహించారు. అలాగే గజ్జరం, మలకపల్లి, తాడిపూడి, తిరుగుడుమెట్ట, ప్రక్కిలంక, బల్లిపాడు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

చాగల్లు: బ్రాహ్మణగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్కూరి దొరయ్య, కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నాడ సింహాద్రి, ఎంపీటీసీ సభ్యురాలు యు.జ్యోతి, జేసీఎస్ ఇన్‌చార్జ్ ఎం.వెంకటరమణ నివాళులర్పించారు. చాగల్లులో ఆత్మ చైర్మన్ గండ్రోతు సురేంద్రకుమార్, పార్టీ మండల శాఖ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, జుట్టా కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కలవలపల్లి, ఊనగట్ల నందిగంపాడు, చిక్కాల, చంద్రవరం, మార్కొండపాడు, ఎస్. ముప్పవరం, నెలటూరు, మల్లవరం, గౌరిపల్లి తదితర గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మహానేతకు నివాళులర్పించారు.



తాళ్లపూడిలో వైఎస్ విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ తదితరుల నివాళి



చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

తాగునీటి ఎద్దడి లేని నియోజకవర్గమే లక్ష్యం

- అందుకు చర్యలు తీసుకుంటాం
- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



ఖండవల్లిలో అరటి రైతులకు బీమా పరిహారం చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: తాగునీటి ఎద్దడి లేని నియోజకవర్గంగా జిల్లాలో నిడదవోలును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఇందుకోసం రూ.72 కోట్ల వ్యయంతో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. మండలంలో శనివారం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీపర్రు నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా అదే గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు.

అరటి రైతులకు తొలిసారి పంటల బీమా

మండలంలోని ఖండవల్లిలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అరటి రైతులకు పంటల బీమా సాయంగా ప్రభుత్వం విడుదల చేసిన రూ.1.82 కోట్ల నమూనా చెక్కును రైతులకు ఆయన అందించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. జిల్లాలో పంటల బీమా పథకం కింద జిల్లాకు రూ.5.19 కోట్లు విడుదల అయితే, వాటిలో సింహభాగం రూ.2.57 కోట్లు నిడదవోలు నియోజక వర్గానికి దక్కడం విశేషం అన్నారు. మండలంలోని 4,395 ఎకరాలకు చెందిన 3418 మంది అరటి రైతులకు రూ.1.82 కోట్ల పరిహారం విడుదల అయ్యిందన్నారు. ఇందులో ఖండవల్లికి చెందిన వెయ్యి మంది రైతులకు రూ.51.84 లక్షల పరిహారం అందిందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ వీరమళ్ళ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, అన్నవరప్పాడు సర్పంచ్ పంతం బాల సుందరి చిన్నా, సొసైటీ అధ్యక్షులు కుసుమే సూరిబాబు, పంతం నాగేశ్వరరావు, రేలంగి ఏసు, ఎంపీటీసీ సభ్యులు ఉద్యాన అధికారి శ్రీనివాస్, ఏవో మేరీ కిరణ్, వైఎస్సార్ సీపీ కేంద్ర పాలక మండలి సభ్యుడు కుందుల భూపతిరావు, సర్పంచ్ కోటిపల్లి శ్రీదేవి, ఎంపీడీఓ దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పంటకూ గిట్టుబాటు ధర

దేవరపల్లి: రైతు పండించే ప్రతి పంటకూ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురంలోని మార్కెట్ యార్డు ఆవరణలో రూ.85 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను రైతు దినోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ ఖాదర్ వల్లీ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనానికి రూ.65 లక్షలు, పరికరాల కొనుగోలుకు రూ.15 లక్షల చొప్పున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను ఈ ల్యాబ్‌లో పరీక్ష చేసి అందజేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా పంటలు నష్టపోయిన నియోజకవర్గంలో రైతులకు రూ.23.21 కోట్ల ఉచిత పంటల బీమా పరిహారం నమూనా చెక్కును ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, దేవరపల్లి, గోపాలపురం ఎంపీపీలు కేవీకే దుర్గారావు, ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల అగ్రి సలహా మండలి చైర్మన్లు గడా రాంబాబు, కూసం రామ్మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలగా శ్రీరామూర్తి, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి, నాలుగు మండలాల ఏవోలు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



గోపాలపురంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు